| **Headline:** NSE names Selection Committee for new MD & CEO | |
|---|---|
| **Source:** Eenadu | **Date:** 6 December 2016 |

# ఎన్ఎస్ఈ సారథి ఎంపికకు కమిటీ

ముంబయి: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ)కి కొత్త మేనేజింగ్ డైరెక్టరు, ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)ని ఎంపిక చేసేందుకు ఓ కమిటీ ఏర్పాటైంది. ఇందులో మహీంద్రా గ్రూపు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, ఆర్బీఐ పూర్వ డిప్యూటీ గవర్నరు ఉషా థోరట్, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ తదితరులు ఉన్నారు. ఈ కమిటీ సూచించే పేరుపై నియామకాలు, పారితోషికాల కమిటీ, ఎన్ఎస్ఈ బోర్డు తుది నిర్ణయం తీసుకుంటుంది. ఎన్ఎస్ఈకి మునుపు ఎండీ, సీఈఓగా ఉన్న చిత్రా రామకృష్ణ వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆమె స్థానంలో జె.రవిచంద్రన్‌కు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు.